

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

### ఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

**గజ్వేల్ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త):** మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం బెజగమ విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో సాయిభార్గవశర్మ విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, ఆంజనేయ స్వామికి పంచామృతాభిషేకం, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం కలిగిన ఆంజనేయస్వామి దేవాలయంకు గతంలో తొగుట పీఠాధిపతి మాధవానందస్వామీజీ ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సహకారం అందించిన భక్తులకు శ్రీ ఆంజనేయస్వామి కృపా కటాక్షాలు లభించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్, చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఊడెం కృష్ణా రెడ్డి, రమేష్‌గౌడ్, అహ్మద్, నిజాముద్దీన్, మల్లేశంగౌడ్, కుమార్‌గౌడ్, కొండల్‌రెడ్డి, స్వామి, తోట చంద్రశేఖర్, తోట సంతోష్, శ్రీనివాస్‌చారి, భక్త బృందం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నాగ పంచమి వేళ దర్శనమిచ్చిన నాగుపాము

**సదాశివపేట, జూలై 28(ప్రభాతవార్త):** నాగ పంచమి వేళ జనులకు దర్శనమిచ్చిన కాలనాగు.... పాము అంటేనే భయపడి జనులకు అసలు సిసలైన నాగుపాము పడగవిప్పి జనుల మధ్య సందడి చేసింది. తెల్లారితే నాగపంచమి అది చూసి చుట్టుపక్కల వారు భయభ్రాంతులకు గురైనారు వెంటనే పాములు పట్టే బబ్లును పిలవగా అతను చాకచక్యంగా సునాయాసంగా పట్టుకొని సంచిలో వేశాడు ఈ నాగుపామును అడవిలో వదిలేస్తామని ఆయన చెప్పారు ఈ సంఘటన సదాశివపేటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ యందు జరిగినది.



దర్శనమిచ్చిన నాగు పాము



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

### ప్రజావాణి దరఖాస్తులను
## సత్వరమే పరిష్కరించాలి
### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదే శించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కారించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తు లను పరిష్కరించడంలో నిర్లక్ష్యంచేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమం లో డిఆర్వో నాగ రాజమ్మ, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మంజీర జల్లెడ పట్టినా దొరకని శాయిబాజ్
#### రంగంలోకి ఎస్ఆర్ఎఫ్, ఫైర్, పోలీస్, రెవెన్యు శాఖలు..



శాయిబాజ్ కోసం గాలింపు చర్యలు చేపడుతున్న అధికారులు,సిబ్బంది.

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 28, ప్రభాతవార్త :** మంజీర నదిని జల్లెడ పట్టినా శాయిబాజ్ ఆచూకి దొరకలేదు. ఆదివారం ముద్దా పూర్ బ్రిడ్జి కింద మంజీర నదిలో గల్లంతైన శాయిబాజ్ అచూకి కను గొనేందుకు సోమవారం ఉదయం ఎస్ఆర్ఎఫ్, ఫైర్, పోలీస్, రెవెన్యు బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. సంఘటన జరిగిన చోట మంజీర నది వెడల్పు 400 మీటర్లు, లోతు 30 నుంచి 40 ఫీట్లు ఉండగా, నదికి వరదలు కొనసాగుతున్నాయి. దీంతో శాయిబాజ్ అచూకి కనుగొనడం క్లిష్టంగా మారినట్లు సహాయక బృందాలు తెలిపాయి. ఎయిర్ బోట్లో, స్కానర్లతో గజ ఈతగాళ్ల నీటిలో దిగి రాత్రి వరకు వెతికినా ఫలితం లేకపోయిందని ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. కాగా గాలింపు చర్యల్లో ఎస్టీఆర్ఎఫ్ ఇంఛార్జి వేణు, ఫైర్ ఆఫీ సర్ వెంకటేష్, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, పోలీసులు, ఎమ్మార్వో సతీష్ సిబ్బంది సంఘటనా స్థలంలో గాలింపు చర్యలు పర్యవేక్షించారు. స్థాని కులు బాధిత కుటుంబీకులు పెద్ద ఎత్తున నది వద్దకు చేరుకున్నారు. కాగా తనప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలి పారు. కాగా గాలింపు చర్యల్లో ఎల్డీఆర్ఎఫ్ ఇంఛార్జి వేణు, ఫైర్ ఆఫీసర్ వెంకటేష్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్,పోలీసులు, ఎమ్మార్వో సతీష్ సిబ్బంది సంఘటనా స్థలంలో గాలింపు చర్యలు పర్యవేక్షించారు.స్థానికులు బాధిత కుటుంబీకులు పెద్ద ఎత్తున నది వద్దకు చేరుకున్నారు.కాగా తన కొడుకు వెంట వెళ్ళిన అతని స్నేహితులపై తనకు అనుమానం ఉందని శాయిబాజ్ తండ్రి గౌస్‌పాషా తెలిపారు. నదిలో కొట్టుకుపోతు రక్షించం దని అరిచినా, వారు పట్టించుకోలేదని కన్నీటి పర్యంత మయ్యాడు. వారిని విచారించి తగిన చర్య తీసుకోవాలని కోరాడు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, జూలై 28 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన శ్రీరామ్‌మల్లేశం(65) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మృతుని కుటుం బాన్ని పరామర్శించి ఆర్థికసహాయం అందజేశారు.ఆయనవెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాచారం ఆలయ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, నాయకులు మర్కంటి కనకయ్య, ముత్యాలు ఉన్నారు.

### వెంకటేశ్వరస్వామి దేవాలయ భూములను కాపాడాలి

**సిద్దిపేట రూరల్, జూలై 28, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలో మోహినిపుర వీధిలో వెలిసిన శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన ఆస్తులను కాపాడాలని దేవాలయంలో వంశపారంపర్య ధర్మకర్తగా ఉన్నవారికి దేవాలయంతో ఎలాంటి సంబంధం లేదని సిద్దిపేటకు చెందిన యాదవ సంఘం అధ్యక్షుడు ఉడత మల్లేశంయాదవ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 1975లో దేవాలయాన్ని సిద్దిపేటకు చెందిన కొంత మంది పుర ప్రముఖులు పెద్దలు కలిసి దేవాలయాన్ని నిర్మించారని తెలిపారు. ఈ దేవాలయం ప్రభుత్వ భూమిలో నిర్మించడం జరిగిందన్నారు. ఆ సమయంలో రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వెంకటనర్సయ్య అధికారిని అడ్డం పెట్టుకుని అప్పటికే 1340 సర్వే నంబర్లలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని తన పేరు మీద చేయించుకున్నారని తెలిపారు. ఆ భూమిని సొంతమని చెప్పి నాలుగు ఎకరాలు తన కొడుకుల పేరున చేసి అమ్ముకున్నారని తెలిపారు. దేవాలయ ఆస్తులపై సమగ్ర విచారణ జరిపి కాపాడాలని కోరారు. 50 ఏళ్లుగా సిద్దిపేట ప్రజలను దేవాదాయశాఖ అధికారులను మభ్యపెట్టి మోసం చేసి వంశపార్యం పర్య ధర్మకర్తగా ఉంటూ దేవాలయానికి భక్తులు ఇచ్చినటువంటి కానుకలు అన్ని తింటూ మోసం చేస్తున్నారని ఆరోపించారు.ధర్మకర్త నుంచి తొలిగిపోవాలని కార్యనిర్వాహణాధికారి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. త్వరలోనే ప్రజాపోరాటం చేసి అన్యాక్రాంతమవుతున్న దేవాలయ ఆస్తులను, హక్కులను కాపాడడానికి ప్రజలను సిద్ధం చేస్తానని తెలిపారు.



మాట్లాడుతున్న మల్లేశం యాదవ్

## సిగాచి బాధిత కుటుంబాలను ఆదుకోవాలి
### అదనపు కలెక్టర్‌తో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందచేస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జూలై 28, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం లో ఆసువులుబాసిన బాధ్యుల కుటుంబాలకు న్యాయం చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరష్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు పటాన్ చెరు బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ సిగాచి పరి శ్రమలో ప్రాణాలు కోల్పోయిన 52మందిలో ఆచూకి లభించని 8 మంది కార్మిక కుటుంబాలకు 15 లక్షల రూపాయల చొప్పున, 44 మందిలో కేవలం 15 కుటుంబాలకు మాత్రమే 10 లక్షల వరకు ఇవ్వడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రతి బాధిత కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందిం చాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్,జహీరాబాద్ ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, జిన్నారం మాజీ జడ్పీటిసి సభ్యులు కొలను బాల్‌రెడ్డి, రామ చంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, నియోజకవర్గంలోని ఆయా మండలాల బిఆర్ఎస్ నాయకుల జిన్నారం వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**పునరావాసం కల్పించాలని వినతి...**
భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఇక్రిశాట్ ఫెన్సింగ్ ప్రాంతంలో ఎంఎంటిఎస్ రైల్వే లైన్ నిర్మాణం నేప థ్యంలో నివాసగృహాలను కోల్పోయిన 218 కుటుం బాలకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు మాజీ మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ ఇతర ప్రాంత నిర్వాసితులకు ఇళ్లను కేటాయించినా ఆ ప్రాంతంలోని వారిపై సవతి తల్లి ప్రేమ ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మానవతా దృక్పదంతో బాధితులకు త్వరలో పునరావాసం కల్పించి ఆదు కోవాలని సూచించారు.



చిన్నశంకరంపేటలో విద్యుత్ స్తంభాన్ని ఢీ కోట్టి బోల్తాపడిన కారు

### రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం
#### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట, జూలై 28, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... చేగుంట మండం పొలంపల్లి గ్రామానికి చెందిన జశ్వంత్(18), మాసాయి పేట మండలం అచ్చంపేటకు చెందిన రమేష్, చిన్నశంకరంపేట మండ లం రుద్రారం గ్రామానికి చెందిన రాములు ముగ్గురు మిత్రులు. సోమ వారం ఉదయం కారులో మెదక్ వైపు నుండి చేగుంటకు వెళ్తున్నారు. చిన్నశంకరంపేట శివారులో ఉన్న పెట్రోల్ పంపు వద్దకు రాగానే కారు అదుపుతప్పి రోడునడ పక్కనే ఉన్న 33/11 కేవి విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కోట్టడంతో వారు ప్రయాణిస్తున్న కారు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో జశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందగా రమేష్, రాములు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను భాగ్యనగరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో రమేష్ పరిస్థితి విషమంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడు జశ్వంత్ తండ్రి రాములు ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. అతివేగం, నిద్రమత్తు ప్రమాదా నికి కారణం కావచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వెస్తున్నారు.

### విద్యుదాఘాతంతో రైతు మృతి

**హవేళిఘనపూర్, జూలై 28,ప్రభాతవార్త:** విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధి వాడిలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. వాడి గ్రామానికి చెందిన జగన్నాథం (50) భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. కాగా బోరు మోటారు నడవకపోవడంతో స్టాటర్ డబ్బా వద్ద సర్వీస్ వైర్‌ను పరిశీలిస్తుండగా విద్యుత్ షాక్ కొట్టడంతో జగన్నాథం అక్కడి కక్కడే మృతి చెందాడు. విద్యుత్ అంతరాయంపై విద్యుత్ అధికారులను ఎల్‌సీ ఇవ్వాలని కోరినప్పటికి ఇవ్వకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతునికి భార్య లక్ష్మీ, ఇద్దరు కుమారులున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

### చిత్తూరు రోడ్డు ప్రమాదంలో చేర్యాల యువకుడి మృతి

**చేర్యాల, జూలై 28, ప్రభాతవార్త:** స్నేహితులతో కలిసి దైవదర్శనానికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. స్థాని కుల వివరాల ప్రకారం...చేర్యాల పట్టణానికి చెందిన వ్యాపారవేత్త బొడ్డు గౌరినాథ్, లావణ్యలకు ఇద్దరు కుమారులు ఉండగా చిన్నకుమారుడైన బొడ్డు భరత్(20) విద్యను కొనసాగిస్తున్నాడు. అయితే తోటి స్నేహితుల తో కలిసి తిరుపతి తిరుమల దేవస్థానానికి దైవదర్శనానికి ఆదివారం రాత్రి వెళుతుండగా ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం భరత్ అక్కడిక్కడే మృతి చెందాడు. భరత్‌తోపాటు ప్రయాణం చేస్తున్న నలుగురు స్నేహితులకు తీవ్రగాయాలు కాగా చిత్తూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

## గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి
### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజన

**టేక్మాల్, జూలై 28, ప్రభాతవార్త**
గ్రామాల్లో పారిశుధ్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం టేక్మాల్ మండల పరిధిలోని ఎలకుర్తి, ధనురా గ్రామాల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లోనపర్యటిస్తూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లోన నిర్మి స్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిర్వహణ తనిఖీ చేశారు.గత సంవత్సరం డెంగీ, మలేరియా కేసులు ఎక్కువగా నమోదయ్యాయన్నారు. అలాంటి గ్రామా లను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదే శించారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకో వాలన్నారు.దోమలన్నీ నిర్మూలనకు ఫాకింగ్ చేపట్టా లన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల మందుల నిల్వలు అందుబాటులో ఉంచాలని, ఆరోగ్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ఇంటిం టికి ఆరోగ్య సర్వే వేగవంతం చేయాలని ఆదేశిం చారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురో గతిని పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదవారి సంక్షేమం కోసం రూపొందించిన పథకం అన్నారు. పేదలకు సొం తింటి కల సహకారం చేయాలని ఉద్దేశంతో ఇంది రమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని క్షేత్రస్థాయి లో త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని బిల్లుల ప్రభు త్వం వెంటనే మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడిఓ రియాజోద్దిన్, పంచాయతీ కార్యాదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

మహారుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



### హనుమాన్‌నగర్‌లో మహా రుద్రాభిషేకం

**సదాశివపేట, జూలై 28(ప్రభాతవార్త):**
శ్రావణమాసం సందర్భంగా సోమవారం నాడు హనుమాన్ నగర్ కాలనీలోని వీరాంజనేయ స్వామి మందిరంలో శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా ఆ దేవాది దేవుడైన మహా శివునికి ప్రీతికరమైన మాసము శ్రావణమాసము ఈ సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకొని శ్రావణమాస ఆరంభ దశ కావడంతో 108 దంపతులచే సామూహికంగా మహా రుద్రాభిషేకం బిల్వార్చన పూజ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కాలనీవాసులే కాకుండా సదాశివపేటలోని ప్రజలందరూ పూజా కార్యక్రమాలకు భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది.

### ఆయిల్‌పామ్ పంటతో అధిక లాభాలు
#### జిల్లా ఉద్యాన వన అధికారి ప్రతాప్ సింగ్

**నర్సాపూర్, జూలై 28, ప్రభాతవార్త:** రైతులు ప్రత్యామ్నాయంగా వరిపంటకు బదులు ఆయిల్ ఫామ్ పంటతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్ సింగ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలోని పుల్కంటి నర్సింలు పంట పొలంలో , లీప్. ఫామ్ రిసోర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ ముక్కలను నాటారు ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్ సింగ్, సంతోష్ లు మాట్లాడుతూ. ఆయిల్ పామ్ పంట సాగులో ప్రభుత్వం బ్సిడీ అందిస్తుందన్నారు. ఈమేరకు 2 వందల రూపాయిలకు ఒక మొక్కలకు ప్రభుత్వం కేవలం 20 రూపాయిలకే అందిస్తుందని అన్నారు. డ్రిప్ సబ్సీడి ఎస్సీ,ఎస్టీలకు వదంద శాతం సబ్సీడి ఉండగా జనరల్ రైతులకు 90 శాతం రాయితీ కల్పిందని తెలిపారు. ఈ మేరకు రైతులు ఆయిల్ ఫామ్ పంటతో అతి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లీప్ ఫామ్ రిసోర్స్ కంపెనీ మేనేజర్ కృష్ణ ,ఏ ఈ ఓ దుర్గప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు లక్ష్మీ మ్మనారాయణ, పుల్కంటి ఆంజనేయులు. తదితరులు ఉన్నారు.



అచ్చంపేటలో ఆయిల్ పామ్ మొక్కలను నాటుతున్న జిల్లా ఉద్యాన వన అధికారి ప్రతాప్ సింగ్

### చెప్పకుండా వెళ్లాడు..శవమై తేలాడు

**ఝరాసంగం, జూలై 28, ప్రభాతవార్త:** ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిన వృద్ధుడు మండలపరిధిలోని మాచ్నూర్ గ్రామశివారులోని నారింజ వాగులో మృతి చెంది కనపించాడు. ఎస్ఐ కథనం ప్రకారం... మండల పరిధిలోని పొట్‌పల్లి గ్రామానికి చెందిన ముంగే రాములు(73) ఈ నెల 24వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోగా కుమారుడు నర్సింలు జహీరాబాద్ రూరల్ పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీ సులు మిస్సింగ్‌గా కేసును నమోదు చేశారు. ఈ నెల 27న మాచ్నూర్ గ్రామ శివారులోని నారింజవాగులో మృతదేహాన్ని గమనించిన ప్రజలు విషయాన్ని ఝరాసంగం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా తప్పిపోయిన ముంగే రాములుదిగా గుర్తించారు. మృతదేహాన్ని జహీరా బాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### పేకాటరాయుళ్ల అరెస్టు

**మునిపల్లి, జూలై 28(ప్రభాతవార్త):** మునిపల్లి మండలం మగ్దూంపల్లి, మేళాసంగెంలోని పేకాట స్థావరాలపై సోమవారం పోలీసులు దాడి చేశారు. మగ్దూంపల్లి సమీపంలోని కోళ్లఫారంలో, మేళాసంగెం చౌరస్తా లోని ఓ హోటల్‌లో పేకాట ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో మునిపల్లి ఎస్సై రాజశేఖర్ తమ సిబ్బందితో కలసి దాడి చేశారు.మగ్దూంపల్లిలో ముగ్గురు, మేళాసంగెం చౌరస్తాలోని హోటల్‌లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మగ్దుంపల్లిలో రూ.లు 3860, ఒక మోటరు సైకిల్,మూడు సెల్‌ఫోన్లు, మేళాసంగెంలో రూ.లు 22,010,నాలుగు సెల్ ఫోన్లను పంచుల సమక్షంలో సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

### గోవా నుంచి తరలిస్తున్న
## 162 మద్యం బాటిళ్లు పట్టివేత

**జహీరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** గోవా నుంచి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నామని డిటీఎఫ్ సిఐ శంకర్, ఎస్ఐ హనుమంతులు తెలిపారు. సిఐ, ఎస్సై కథనం ప్రకారం... జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జహీరాబాద్ సమీపంలోని చిరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా హైదరాబాద్‌కు చెందిన యశ్వంత్‌రెడ్డి కారును తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 162 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కుని జహీరాబాద్‌లోని ఎక్సైజ్‌స్టేషన్‌కు తరలించామన్నారు. దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు అనుదీప్, రమేష్, మురళి, ఉమారాణి పాల్గొన్నారు.



మద్యం బాటిళ్లను తరలిస్తున్న నిందితుడితోపాటు ఎక్సైజ్ పోలీసులు

## కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తా
### బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు చంద్రం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
భవన నిర్మాణ రంగాల కార్మికులకు అండగా ఉంటా... కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరా టం చేస్తానని బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండాభూదేవి ఫంక్షన్‌హాల్‌లో సోమ వారం నిర్వహించిన బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర మహాసభ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి భవన నిర్మాణ కార్మికులు వలస వస్తుండం తో ఈ ప్రాంత కార్మికులకు తీరని అన్యాయం జరు గుతుందన్నారు. కార్మికుల సంక్షేమానికి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 1996 చట్టం అమలు చేయడం జరిగిందన్నారు. 1996 చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌక ర్యం రూ.10 లక్షలు ఇవ్వలన్నారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాల న్నారు.నిజమైన కార్మికులను గుర్తించి రూ.10 లక్షల వరకు పనిముట్ల మీద రుణ సౌకర్యం కల్పించాల న్నారు. 55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికునికి రూ.5 వేల పెన్షన్ చెల్లించాలన్నారు. సాధారణ మరణం చెందిన కార్మికుల కుటుంబానికి రూ. 2 లక్షలు చెల్లించాలన్నారు. కార్మిక బోర్డుకు చైర్మన్ వెంటనే నియమించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి సర్కారు సిద్దంగా ఉందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి తెలిపి నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భవన నిర్మాణ రంగాల కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కార్మి కుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అవుతా యన్న అశాభావం వ్యక్తం చేశారు. నెల రోజుల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించా లని లేనట్లయితే కార్మికులతో కలిసి ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. బిఎన్ఆర్కెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు, జిల్లా అధ్య క్షులు శ్రీశైలం, రవీందర్, భాస్కర్, తోట్ల నర్సిం హులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, గిరికొండల్‌రెడ్డి, వివిధ జిల్లా బిఎన్ఆర్కెఎస్, రాష్ట్ర, జిల్లా నాయకులు తదిత రులు మాట్లాడారు. కార్యక్రమంలో బిఎన్ఆర్కెఎస్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్..

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

**మెదక్ టౌన్, జూలై 28, ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యల పైన జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతులు సమర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించడంలో వివిధ శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తులకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సత్వర పరిష్కారం చూపి ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. ప్రతివారం వచ్చే వినతులను, ఎప్పటికప్పుడు ఆయా దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 120 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, భూసమస్యలు50, పెన్షన్15, ఇందిరమ్మ ఇళ్లు18, ఇతర సమస్యలు37, దరఖాస్తులున్నాయి. ఈప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ భుజంగరావు, సంబంధిత ఇతరశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయం తనిఖీచేసిన జిల్లా కలెక్టర్

**హత్నూర, జూలై 28, ప్రభాతవార్త:** హత్నూర మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి ఎంపిడివోకు పలు సూచనలు చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**-జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 28, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల సత్వరపరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజరాణిలకు ఫిర్యాదులను సమర్పించారు. కాగా రెవిన్యూ 15, పౌరసరఫరాల శాఖ 09, పంచాయత్‌రాజ్ 09, డిఆర్‌డిఓ 09, వివిధశాఖలకు సంబంధించి 12, మొత్తంగా 54 ఫిర్యాదులు అందాయి. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజరాణి, జడ్పిసిఈఓ జానకిరెడ్డి, వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల విద్యార్థినులతో కలెక్టర్ సహపంక్తి భోజనం

**హత్నూర, జూలై 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హత్నూరలోని కస్తూర్బా బాలికల పాఠశాలను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మిక సందర్శన చేశారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులతోకలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి స్వప్న, తహసీల్దార్ ఫర్హీన్‌షేక్, ఎంపిటిఓ శంకర్, వివిధశాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛందంగా ప్రజలు పోలీస్‌సేవలను వినియోగించుకోవచ్చు

**-అదనపు ఎస్పీ మహేందర్**

**మెదక్ టౌన్, జూలై 28, ప్రభాతవార్త:** పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులను అదనపు ఎస్పీ మహేందర్ స్వీకరించారు. కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుండి 18ఫిర్యాదులను స్వీకరించామన్నారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాలమేరకు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలనుస్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్సై, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితికి, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడోవ్యక్తి ప్రమేయం లేకుండా, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసుసేవలను వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్టప్రకారం పరిష్కరించుకొనేలాగా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్‌శాఖ పని చేస్తుందని తెలియజేశారు. ప్రజాసమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమంద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు.

## సంగారెడ్డి జిల్లా ఏఐటియుసి నూతన కమిటీ ఎన్నిక

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జూలై 28, ప్రభాతవార్త:** జిల్లామహాసభలో ఏఐటియుసి రాష్ట్రఅధ్యక్షులు ఎండి యూసుఫ్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం.నరసింహులు హాజరై సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా కమిటీలో 20మంది ఆఫీస్ బేరర్లు 9మందితో సంగారెడ్డి జిల్లా కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకమిటీ గౌరవ అధ్యక్షులుగా నిరుడి సాయిలు, అధ్యక్షులుగా ఎం.ఎ.రెహమాన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బోయిన్ ప్రసాద్, ప్రధానకార్యదర్శిగా బి.వెంకటరాజ్యం, ఉపప్రధాన కార్యదర్శిగా ఎస్.చిరంజీవి, ఉపాధ్యక్షులుగా సలీం, లింగమయ్య, శంకరప్ప, ఆర్.లక్ష్మి ృ, కె.శంకరయ్య, కోశాధికారిగా జి.ఆంజనేయులతో నూతన జిల్లాసమితిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అజోల్లతో అద్భుత ఫలితాలు....

**-ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 28, ప్రభాతవార్త:** రైతులకు అతి తక్కువ ఖర్చుతో అతి సులువుగా రైతు స్థాయిలో అభివృద్ధి చేయదగు జీవన ఎరువు అజోల్ల అని రామాయంపేట ఇన్చార్జి వ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇది నీటి మొక్క. ఈమొక్క వల్ల రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. దీని సాగు విధానం, వివిధపంటల్లో జీవన ఎరువుగా వాడడానికి అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోగల జీవన ఎరువని, ఈ జీవన ఎరువు వాడకంపై రైతులకు వ్యవసాయశాఖద్వారా విస్తృతంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గాలిలోని నత్రజనిని మొక్కలలో నిక్షి ప్తంచేసుకొని నేలకు నత్రజనిని అందించడం జరుగుతుం దన్నారు. ఈమొక్క ఆకులో అనబేనా అనే నీలి ఆకుపచ్చ నాచు సహజీవనం చేయడం ద్వారా గాలిలోని నత్రజనిని మొక్కలో, నేలలో స్థిరీకరించడం ద్వారా రైతులకు నత్రజని సంబంధ ఎరువులు ముఖ్యంగా యూరియా వాడకాన్ని 10నుండి 15కెజిల వరకు తగ్గించుకునే అవకాశం ఉంది. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం ద్వారా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటుగా చీడపీడల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీన్ని నివారించాలంటే ప్రత్యామ్నాయంగా సహజపద్ధతిలో నత్రజనిని నేలకు అందించే ఈ అజల్లోమొక్క ఎంతో ఉపయోగపడుతుంది. కేవలం రైతులకు జీవన ఎరువుగా వినియోగించడమేకాకుండా పాడి రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. దీనిని దాణాగా పశువుల మేతలో జత చేసినట్లయితే రైతులకు పశువుల మేతపై పెట్టే ఖర్చును చాలావరకు తగ్గించుకునే అవకాశం ఉంటుంది. అదేవిధంగా పశువుల మేతలో ఈ అజోల్లామొక్కను కలిపివేయడం ద్వారా పాలలో వెన్నశాతం పెరిగి పాలకు ఎక్కువధర పొంది అధిక ఆదాయం పెరిగే అవకాశం ఉంది. పశువులకు దీనిని దాణాగా వినియోగించుకోవచ్చు. కావున రైతులు వరిపంటలో ఈ అజోల్ల వాడకాన్ని అలవాటు చేసుకోవాలి. అజోల్ల పెంపకానికి ప్రభుత్వం నుండి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రశాంతంగా జరిగిన అడ్వకేట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికలు

**- డైరెక్టర్లుగా అప్పారావు, మల్లేష్, చెన్నారెడ్డి, ఇంద్రవర్ధనగౌడ్‌లు**



**హైదరాబాద్, జూలై 28 ప్రభాతవార్త:** అడ్వకేట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికలలో డైరెక్టర్లుగా సిటీ సివిల్ కోర్టు బ్రాంచ్ నుండి అప్పారావు మక్కెన, నాంపల్లి క్రిమినల్ కోర్టు బ్రాంచ్ నుండి మల్లేష్ కర్కే, సికింద్రాబాద్ కోర్టు బ్రాంచ్ నుండి చెన్నారెడ్డి రావుల, రంగారెడ్డి జిల్లా కోర్టు బ్రాంచ్ నుండి జె.ఇంద్రవర్ధన గౌడ్‌లు ఎన్నికయ్యారు. ఎల్బీనగర్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టులో ఆదివారం అడ్వకేట్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నుండి బ్రాంచ్ నుండి అప్పారావు మక్కెన, పి.రాంబాబు, టి.ఎస్.కె. త్రిలోక్‌రాజ్ పోటీ చేయగా, అప్పారావు మక్కెనా విజయం సాధించారు. నాంపల్లి క్రిమినల్‌కోర్టు బ్రాంచ్‌నుండి బాలరాజ్ వి, బాల్‌రెడ్డి జిల్లెల్ల, మల్లేశ్ కరికే, ఎ.వెంకటరమణరెడ్డి, పోటీ చేయగా, మల్లేశ్ కరికే విజయంపొందారు. సికింద్రాబాద్ కోర్టు బ్రాంచ్ నుండి చంద్రశేఖర్ తూము, చెన్నారెడ్డి రావుల, రమేష్ యారా, శ్రీనివాస్ చామల పోటీ చేయగా చెన్నారెడ్డి రావుల గెలుపొందారు. రంగారెడ్డి జిల్లా కోర్టు బ్రాంచ్ నుండి జె ఇంద్రవర్ధన్‌గౌడ్, జగన్‌రెడ్డి నోముల, రవీందర్‌రావు మంత్రి పోటీలో ఉండగా రవీందర్ రావుపై జె.ఇంద్రవర్ధన్‌గౌడ్ విజయం సాధించారు.

## సాంస్కృతిక సంస్థలతో తెలుగు సంస్కృతి పరిరక్షణ : బండారు దత్తాత్రేయ

**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** సాంస్కృతిక సంస్థలతో తెలుగుసంస్కృతి పరిరక్షణ సాధ్యమని, ఏభైనాలుగు ఏళ్ళుగా వంశీసంస్థద్వారా వంశీ రామరాజు కళారంగానికి చేస్తున్నసేవ విశేషం అని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ కొనియాడారు. చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధానవేదికపై వంశీ ఇంటర్నేషనల్ నిర్వహణలో వంశీ రామరాజు సుధాదేవి దంపతులు వైవాహిక స్వర్ణోత్సవం ప్రముఖ వ్యాఖ్యాత్రి సుధామయి జన్మదినోత్సవం సందర్భంగా తెలుగు పాటకు పట్టాభిక్షేకం పేరిట సినీ సంగీత విభావరి జరిగింది. ముఖ్య అతిథిగాపాల్గొన్న బండారు దత్తాత్రేయ రామరాజు దంపతులను సుధామయినీ సత్కరించి మాట్లాడారు. వంశీ రామరాజు విలువతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్థూ తెలుగువారు గర్వపడేలా సమాజానికి మేలుచేస్తున్నారు అని ప్రశంసించారు. సుధామయి వందల సినీ పాటల కార్యక్రమాలకు వ్యాఖ్యానం చేస్తూ వ్యాఖ్యాన శిరోమణిగా



వంశీ రామరాజు దంపతులను సత్కరిస్తున్న హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ

గుర్తింపు పొందారు అని అభినందించారు సంఖ్యా శాస్త్రవేత్త దైవజ్ఞశర్మ సినీనిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ అభినందించారు. ఈసందర్భంగా సుధామయి వ్యాఖ్యానంలో ప్రముఖ గాయనీగాయకులు సినీపాటలు మధురంగా ఆలపించారు. శైలజ కార్యక్రమ పర్యవేక్షణ చేశారు.

## అటెన్షన్ డైవర్షన్ చేసి డబ్బును దొంగలించిన ముఠా అరెస్టు

**మెహిదీపట్నం, జులై 28, ప్రభాతవార్త :** ఈ నెల 25వ తేదీన సాయిప్రసాద్‌రెడ్డి అనేవ్యక్తి ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా తీసుకొని 5మంది నిందితులను సోమవారం పట్టుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సోమవారం టోలిచౌకి పిఎస్ లో సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ కృష్ణ గౌడ్ వివరాలను వెల్లడించారు. టోలిచౌకి కి చెందిన సాయి ప్రసాద్ రెడ్డి క్రిప్టో కరెన్సీ కోసం ఆన్లైన్లో వెతుకుతుండగా ఆన్లైన్లోనే టోలిచౌకి ప్రాంతానికి చెందిన మజా అనే వ్యక్తి అతనికి పరిచయం అయ్యాడు. తన మిత్రుడి వద్ద 10 లక్షల రూపాయల విలువగల క్రిప్టో కరెన్సీ ఉన్నాయని నమ్మవలికి టోలిచౌకిలోని తన మిత్రుడి ఆఫీసుకి ఈనెల 25న తీసుకొని వచ్చాడు. అక్కడ బాధితుని వద్దనుండి 6,40,000/ నగదును తీసుకొని ఉడయించారు. మరో వ్యక్తి వద్ద నుండి కూడా 5 లక్షల రూపాయలు తీసుకొని వుడాయించారు. ఈకేసుకుసంబంధించి ఐదుమంది బహదూర్‌పూరా ప్రాంతానికి చెందిన మహమ్మద్ బిలాల్ 28, హకీంపేట టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహమ్మద్ అబ్దుల్‌ఆజం అలియాస్ పర్వేజ్30, శంషాబాద్ మోహన మొహల్లా ప్రాంతానికి చెందిన మహమ్మద్ ఇక్బాల్ 30,




వివరాలను తెలుపుతున్న సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ కృష్ణ గౌడ్...

టోలిచౌకి హకీంపేట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జమీల్ అమీద్ 25, టోలిచౌకి ఎండి లైన్స్ ప్రాంతానికి చెందిన సయ్యద్ మాజ్‌హుస్సేన్ 23 నిందితులను అదుపులోకితీసుకోని రిమాండ్‌కుతరలించారు. మరోనలుగురు టోలిచౌకిప్రాంతానికి చెందిన అబ్దుల్‌షాహిద్, ముక్తార్ అహమ్మద్,మహమ్మద్,అఖిల్ నిందితులు పరారీలో ఉన్నట్లు సౌత్ వెస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ కృష్ణగౌడ్ వెల్లడించారు. సీఐ రమేష్‌నాయక్, డిఐ బాలరాజ్, ఎస్ఐ రాఘవేందర్ కు తగిన క్యాష్ ప్రైస్ ఇవ్వనున్నట్లు అడిషనల్ డీసీపీతో పాటు ఏసీపీ సయ్యద్ ఫయాజ్ తెలిపారు.

## మేజర్ కవిత వాసుపల్లికి సత్కారం



**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** బ్రహ్మపుత్ర నదిపై 1,040 కి.మీ రాఫ్టింగ్ యాత్రను పూర్తి చేసిన ఏకైక మహిళగా అసాధారణ విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించిన భారత సైన్యంలో వైద్య అధికారిగా సేవలందిస్తున్న మేజర్ కవిత వాసుపల్లిని హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం రామ్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆమె ఇప్పుడు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ (లండన్) ఎంట్రీని కలిగి ఉంది. ఆ బృందం కేవలం 28 రోజుల్లోనే 1,040 కి.మీ.ల దూరం ప్రయాణించి, ఇండోటిబెటన్ సరిహద్దుకు సమీపంలోని గెల్లింగ్ గ్రామం నుండి భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న హాట్సింగిమారి వరకు ప్రయాణించింది. సాహస క్రీడలు సేవా రంగంలో అసాధారణ ఘనత సాధించిన తర్వాత ఆమె బండారు దత్తాత్రేయను కలిశారు.



**వినియోగదారుల ఫిర్యాదులు సత్వరమే పరిష్కారం : ఎస్ఈ**

**మైలార్‌దేవ్‌పల్లి, జూలై 28 ప్రభాతవార్త :** వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని ఎస్ఈ శ్రీ రామ్ మోహన్ అన్నారు. రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి సెక్షన్ ఏఈ శ్రీనివాస్, శాస్త్రిపురం సెక్షన్ ఏఈ సుధాకర్ బాబుతో కలిసి ఆయన ఆషామాబాద్, క్రిస్టల్ టౌన్లలో పర్యటించి ట్విట్టర్లలో వినియోగదారుల నుంచి వచ్చిన విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీ రామన మోహన్ మాట్లాడుతూ వినియోగదారుల నుంచి వచ్చే సమస్యలను పరిష్కంచటానికి విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేయాలని తెలిపారు. వట్టెపల్లిలో విద్యుత్ వినియోగదారుల నుంచి సమస్యలను డిఈ రత్నాకర్‌రావు అడిగి తెలుసుకునానరు. డివిజనల్ ఇంజనీరు రత్నా కర్ రావు మాట్లాడుతూ టిజిఎస్‌పిటిసిఎల్ సిఎండి ముషా రఫ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను పరిష్కారం కోసం పని చేస్తున్నామని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించి విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని ఆయన కోరారు.

## వైభవంగా ముగిసిన కావడి యాత్ర



కావడి యాత్రలో పాల్గొన్న కావడి సంఘం ప్రతినిధులు

**చార్మినార్, జూలై 25 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీతో పాటు పలు ప్రాంతాలలో రెండు రోజుల పాటు అత్యంత వైభవంగా కొనసాగిన భవ్య కావడి యాత్ర సోమవారంతో ముగిసింది. కావడి యాత్రకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కావడి సేవా సంఘం అధ్యక్షులు మాంగేరాం తాయల్, ఘాన్సీ బజార్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నితేష్ అగర్వాల్, సంఘం ప్రతినిధులు పంకజ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. కావడి యాత్ర విజయవంతం చేసినందుకు సంఘం అధ్యక్షులు మాంగేరాం తాయల్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా : అద్దంకి దయాకర్



**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి త్వరితగతిన ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని శాసనమండలి సభ్యుడు అద్దంకి దయాకర్ హామీ ఇచ్చారు. సోమవారం అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో నిరుద్యోగ యువతీ యువకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి పొట్లూరి పద్మజ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఇప్పటికే పెండింగ్‌లో ఉద్యోగాల భర్తీ అంశాన్ని కూడా త్వరితగతిన పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని, తాను గ్రంథాలయాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్న వ్యక్తినని, విద్యార్థినీ విద్యార్థులుఉ ప్రస్తావించే అంశాలు తనకూ తెలుసునని అన్నారు. గతంలో గ్రంథాలయానికి వచ్చిన సందర్భంలో విద్యార్థులు కొన్ని అంశాలు లేవనెత్తారని, వాటిని కూలంకశంగా పరిశీలించి ప్రభుత్వం వద్ద ప్రస్తావిస్తానన్నారు. జాబ్‌క్యాలెండర్ ప్రకటించి విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని, రేవంత్‌సర్కార్ నిరుద్యోగులకు ఉండే ప్రభుత్వం అని, గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా నిరుద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు.

## తడి,పొడి చెత్తను వేరుచేసి ఆటోల్లో వేయండి : కమిషనర్ శరత్‌చంద్ర

**నార్సింగి, జూలై 28 ప్రభాతవార్త :** ప్రజలంతా తమ ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోలలో వేయాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్‌లో మాధవీనగర్ కాలనీలో కమీషనర్ ప్రజలకు తడి,పొడి చెత్త వేరు చేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్లు, ఇంటి పరిసరాలలో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూడాలని తెలిపారు. చెత్త, నీరు ఉన్నచోటనే వ్యాధి కారకాలైన దోమలు, ఈగలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, బోధకాలు, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలుతాయన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, ఆసనాలు, యోగ, ప్రాణాయామం, ధ్యానం చేస్తూ పరిశుభ్రతను పాటించే వారు 90.శాతం వ్యాధులకు దూరం అవుతారన్నారు. కార్పోరేషన్ పరిధిలోని ప్రజలంతా పరిశుభ్రతను పాటించాలని కమిషనర్ శరత్‌చంద్ర సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్.ఓ శివకుమార్, డిఇఇ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, ఎస్ఐజి వెంకట్‌రెడ్డి, టిఎంసి శ్రీలత, వార్డు ఆఫీసర్ అహ్మద్, బిల్ కలెక్టర్లు నరేందర్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.



## 17,18 తేదీలలో మైనార్టీలపై దాడులను అరికట్టాలని చలో ఢిల్లీ

**సైఫాబాద్, జూలై 28 ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా క్రైస్తవులు, దళితులపైన జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ 'చలో ఢిల్లీ' పేరిట ఆగస్టు 17, 18 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని భారతీయ దళిత మైనార్టి విమోచన సమితి ప్రకటించింది. ముఖ్యంగా ఛత్తీస్‌ఘడ్‌లో క్రైస్తవులపైన జరుగుతున్న దాడులన అరికట్టి తగిన రక్షణ కల్పించాలని సమితి ప్రతినిధులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షుడు గోల్లపల్లి దయానందరావు, రాష్ట్ర అధ్యక్షు డు అశ్వీరాదం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ నాథన్, వివిధ పార్టీల నేతలు విజిఆర్ నారగోని, శ్రీనివాస్‌యాదవ్, మల్లంపాటి రమేష్ తదితరులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ళలో మైనార్టిలపై




సమావేశంలో మాట్లాడుతున్న నాథన్

దాడులు, హత్య లు, అత్యాచారాలు పెరిగిపోయాయని, రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ల శాతాన్ని పెంచి అధునిక పద్ధతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఢిల్లీలో మైనార్టిల సమస్యలపై ప్రధానిని కలిసి వినతి పత్రాన్ని సమర్పిస్తామన్నారు.

## హెపటైటిస్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండాలి

**ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి**

**ముషీరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** హెపటైటిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే అంటువ్యాధుల సమూహమని, దీని బారిన పడిన వారు చికిత్స చేయించుకోకుండా నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక కాలేయ వ్యాధి, సిర్రోసిస్ మరియు కాలేయ క్యాన్సర్‌కు కూడా దారితీసే ప్రమాదం ఉందని అన్నారు. హెపటైటిస్‌లో హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, హెపటైటిస్ డి, హెపటైటిస్ ఈ అనే రకాలు ఉంటాయని, ఇవి ఒక ప్రత్యేకమైన వైరస్ వల్ల వస్తుందని తెలిపారు. హెపటైటిస్‌ను గుర్తించటానికి రెగ్యులర్ స్క్రీనింగ్ మరియు రక్త పరీక్షల ద్వారా, లివర్ ఫంక్షన్ పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చునని అన్నారు. కలుషిత ఆహారం, కలుషిత నీరు, హెపటైటిస్ సోకిన వ్యక్తితో సన్నిహితంగా ఉండటం, సూదులు ఇతర డ్రగ్ ఇంజెక్షన్ పరికరాల ద్వారా ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని, అదే విధంగా ప్రసవ సమయంలో తల్లి నుండి బిడ్డకు కూడా హెపటైటిస్ సంక్రమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటించటం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చునని తెలిపారు. సురక్షిత సెక్స్, ఒకరు వాడిన సూదులు, సిరంజిలు మరొకరు వాడకుండా ఉండటం, పారిశుద్ధ్యం తక్కువగా ఉన్న ప్రాంతాలకు వెళ్లినప్పుడు కలుషిత ఆహారం, కలుషిత నీరు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని, పచ్చి లేదా తక్కువ ఉడికించిన సీఫుడ్ మరియు సెల్ఫిష్‌లను తీసుకోకుండా ఉండాలని సూచించారు. హెపటైటిస్ బారిన పడిన వారు సకాలంలో చికిత్స చేయించుకోవటం ద్వారా వ్యాధి నుండి బయటపడవచ్చునని తెలిపారు.

## అగ్రస్థానంలో మహమ్మద్ రిజ్వాన్



టాప్‌లో నిలిచిన మహ్మద్ రిజ్వాన్

**-యూత్ ఓపెన్ రెగెట్టా టోర్నీ**

**హైదరాబాద్, జూలై 28,ప్రభాతవార్త:** హుస్సేన్ సాగర్ వేదికగా జరుగుతున్న సికింద్రాబాద్ క్లబ్ యూత్ ఓపెన్ రెగెట్టా చాంపియన్షిప్ ఆసక్తికరంగా సాగుతున్నది. పోటీల మూడో రోజు సోమవారం వివిధ విభాగాల్లో సెయిలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఆప్టిమిస్టిక్ మెయిన్ ఫ్లీట్లో ఎన్వోఎస్సీకి చెందిన మహమ్మద్ రిజ్వాన్ ఆరు రేసుల్లో 10.0 స్కోరుతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇదే కేటగిరీలో బొంగూరు బన్నీ(టీఎస్సీ), కృష్ణ వెంకటాచలం (ఆర్‌ఎమ్ఎస్సీ) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. ఉదయం పూట తీవ్రమైన గాలులతో సెయిలర్లు సతమతం కాగా, మధ్యాహ్నం నాటికి కుదురుకోవడంతో సెయిలర్లు తమ రేసింగ్‌కు పదునుపెట్టారు. మిగతా విభాగాలు ఐఎల్సీఏ 4 డివిజన్లో రమాకాంత్ టాప్లో ఉండగా, బాలికల కేటగిరీలో ఆస్తా పాండే, ఆప్టిమిస్టిక్ గ్రీన్ ఫ్లీట్లో యువరాజ్, బాలికల్లో సోనియా అగ్రస్థానంలో దూసుకెళుతున్నారు. బాలికల ఆప్టిమిస్టిక్ విభాగంలో శ్రింగారి రాయ్ (ఎన్ఎస్సీ) ఓవరాల్‌గాతొమ్మిదో స్థానంలో ఉంది.

## పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు



## దాతలు ముందుకు రావాలి

**నార్సింగి, జూలై 28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు మరింత మంది ముందుకు రావాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎస్.ఎ గ్లోబల్ సంస్థ ఆధ్వర్యంలో హైదర్షాకోట్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదువుతున్న వారంతా నిరుపేదల బిడ్డలేనని తెలిపారు. వీరికి చదువుకోవాలన్న ఆసక్తి, ఆశ ఉన్నా ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధ్యలోనే చదువులకు దూరం అవుతున్నారన్నారు. ఇలాంటి వారికి సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డ వారు సహకారం అందించి వీరి జీవితంలో వెలుగులు నింపాలని సూచించారు. ప్రభుత్వం పాఠశాలల పట్టిష్టానికి, మెరుగైన విద్యా బోధనకు తీవ్రంగా శ్రమిస్తుందని, ప్రభుత్వకు తోడుగా దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని దులు ప్రభుత్వ బడుల్లోని చిన్నారులకు చేయూతనందిస్తే మెరు గైన ఫలితాలు వస్తాయన్నారు. ఇప్పటికే సర్కారు బడుల్లోని ప దో తరగతి ఉత్తీర్ణతా శాతంను పరిశీలిస్తే కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వస్తున్నాయన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాజేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ముషీరాబాద్, జూలై 28, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై కుటుంబ సభ్యులు నలుగురు కలిసి వెళ్తూ ఉండగా ప్రమాదానికి గురై వాహనం నడుపుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. దోమలగూడ ఎస్ఐ కే.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బి.అశోక్(38) అనే వ్యక్తి రాంనగర్‌లో నివసిస్తూ, నెక్లెస్ రోడ్డులో క్యాంటిన్ నడుపుతూ ఉండేవాడు. సోమవారం సాయంత్రం రాంనగర్ నుండి నెక్లెస్ రోడ్డులోని క్యాంటిన్‌కు భార్య లావణ్య(30), చెల్లెలు కవిత (31), కూతురు (6) తో కలసి ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. స్టీల్ బ్రిడ్జ్ నుండి దిగుతున్న క్రమంలో బండి అదుపుతప్పి డివైడర్‌ను గుద్దుకుని క్రింద పడిపోవటంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా కుటుంబ సభ్యులు గాయాలతో బయట పడ్డారు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని, అశోక్ మృతదేహాన్ని గాంధీ హాస్పటల్‌కు తరలించి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం శ్రీకర హాస్పటల్‌కు తరలించారు. అశోక్ కుమార్తెకు కూడా తలకు బలమైన గాయాలయ్యాయని, ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎక్కువ మందితో పరిమితికి మించి ద్విచక్రవాహనంపై ప్రయాణమే ప్రమాదానికి కారణం కావచ్చని, అశోక్ హెల్మెట్ పెట్టుకున్నప్పటికీ, దాని క్లిప్ పెట్టుకోకపోవటం వల్ల హెల్మెట్ క్రింద పడి తలకు బలమైన గాయాలు అయినట్లు భావిస్తున్నారు.

## భవనంపై నుంచి జారి పడి ప్లంబర్ మృతి

**చార్మినార్, జూలై 28 ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు భవనంపై నుంచి జారి పడి ఓ ప్లంబర్ మృతి చెందిన సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రవీణ్ కుమార్ కథనం ప్రకారం..పాతబస్తీ జహనుమా ప్రాంతానికి చెందిన మహ్మద్ చాంద్ (34) వృత్తి రీత్యా ప్లంబర్.ప్లంబర్ పని చేస్తూ భార్య,పిల్లలను పోషిస్తున్నాడు.కాగా సోమవారం ఉదయం కిషన్‌బాగ్‌లోని చిరాగ్అలీనగర్‌లో ప్లంబర్ పని కోసం మహ్మద్ చాంద్ వెళ్లాడు.భవనం మొదటి అంతస్థు మీదకు ఎక్కి మహ్మద్ చాంద్ పైపు పనులు చేస్తున్నాడు.తుప్పు పట్టి ఉన్న పైపు లైన్ విరిగి పోవటంతో అదుపు తప్పి మహ్మద్ చాంద్ భవనం మీద నుంచి కిందకు జారి పడి పోయాడు. ఈ సంఘనటలో మహ్మద్ చాంద్ తలకు తీవ్ర గాయలఅయ్యాయి.బహదూర్‌పుర లో ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించగా అప్పటికే ప్లంబర్ మహ్మద్ చాంద్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఉస్మానియా మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం చాంద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.చని పోయిన మహ్మద్ చాంద్‌కు భార్య,పిల్లలు కలరు.ఈ కేసు ను బహదూ

## ఆగస్టు 23,24 తేదీల్లో 'ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్'



టీషర్ట్, మెడల్స్ అవిష్కరిస్తున్న నికత్ జరీన్

**హైదరాబాద్, జూలై 28,ప్రభాతవార్త:** ఎన్ఎండిసి హైదరాబాద్ మారథాన్ 2025ను ఆగస్టు 23,23 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈమేరకు సోమవారం బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో బాక్సర్ నికత్‌జరీన్ చేతుల మీదుగా టీషర్ట్, మెడల్స్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 23న శనివారం ఉదయం 7గంటలకు హైటెక్స్‌లో 5కెంన్, ఆగస్టు 24ఆదివారం ఫుల్ మారథాన్‌ను ఉదయం 4.30కి పీపుల్స్‌ప్లాజాలో ప్రారంభమై గచ్చిబౌలి స్టేడియం వద్ద ముగుస్తుందని తెలిపారు. ఈసారి దాదాపు 28వేలమంది ఈరేస్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎండిసి ఈడీ సంజీవ్ సహి, ఫస్ట్‌బ్యాంక్ తెలంగాణ రీజనల్ హెడ్ శ్రీనివాస్‌గుట్టి, రైస్ డైరెక్టర్ రాజేశ్ వెచ్చా పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ మహేష్ బాబు సంస్మరణ సభ



పోలీస్ ట్రైనింగ్ సెంటండీఎస్పీ మహేష్ బాబు సంస్మరణ సభలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, జూలై 28 ప్రభాతవార్త:** ఇటీవల మృతి చెందిన హుజూరాబాద్ ఏసీపీ మాధవి భర్త, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ మహేష్ బాబు సంస్మరణ సభలో సోమవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పాల్గొన్నారు. మహేష్‌బాబు మంచి అధికారిగా పేరును సంపాదించారని ముఠాగోపాల్ అన్నారు. ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాల్సిన ఆయన అనతికాలంలోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ సభలో బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠానరేశ్, గడ్డమీది శ్రీనివాస్, బంగారి ఉమేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన తహసీల్దార్



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

**సంగారెడ్డి టౌన్, జూలై 28, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని రెవిన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో ప్రజలు అందచేసిన దరఖాస్తులను తహసీల్దార్ జయరాంనాయక్ స్వీకరించారు. అందిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

## ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎడిఎ, ఎఓల దృశ్యం

**నాగల్‌గిద్ద, జూలై 28, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఫర్టిలైజర్ దుకాణాలను సోమవారం ఎడిఎ నూతన్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారిలు తనిఖీ చేశారు. దుకాణాల్లో నిర్వహిస్తున్న రికార్డులను అధికారులు పరిశీలించారు. రైతులకు నాణ్యమైనవిత్తనాలు, ఎరువులను, పురుగు మందులను అందించాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విధిగా రశీదులు అందచేయాలన్నారు. ఈసందర్భంగా ఆయాగ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పంటలను అధికారులు పరిశీలించి పంటలకు సోకిన తెగులు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

## అధ్వానంగా రోడ్డు-లారీలను అడ్డుకున్న ప్రజలు



అధ్వానంగా మారిన బ్యాతోల్-లకడారం రోడ్డు దృశ్యం

**కంది, జూలై 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బ్యాతోల్ నుంచి లకడారం వెళ్లే రోడ్డుపై లారీలు అధికంగా తిరుగాడుతుండటంతో రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారిందని ఆరోపిస్తూ అటుగా లారీల రాకపోకలను సోమవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. రోడ్డు గుండా నిత్యం 100 నుంచి 200వందల వరకు లారీలు తిరుగాడుతుండటంతో రోడ్డు దుస్థితి అధ్వాన్నంగా మారిందని, అయినా లారీల యజమానులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో ఆందోళనకు గురైన ప్రజలు సోమవారం అటుగుండా లారీలు తిరుగాడకుండా అడ్డుకున్నారు. రోడ్డుపై కాలినడక నడిచే అవకాశం లేకుండా పోయిందని, ఫలితంగా పాఠశాలలకు, కర్మాగారాలకు వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, లారీల యజమానులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వర్షాలు కురవాలంటే శివాలయంలో పూజలు

**చౌటకూరు, జూలై 28, ప్రభాతవార్త:**
వర్షాలు కురవాలని మండల కేంద్రమైన చౌటకూరులో కొలువున్న శ్రీ అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరుడి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయంలోని శివలింగానికి భక్తులు తమ ఇళ్ల నుంచి మహిళలు జలంతో ఆలయానికి చేరుకుని శివలింగానికి అభిషేకం నిర్వహించి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం నుంచి ఊరేగింపుగా గ్రామశివారులోని కోమటిచెరువుకు చేరుకుని తూమువద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగమ్మతల్లికి, వరుణదేవుడికి వరద పాయసం చేసి ప్రసాదాన్ని నివేదించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు లక్ష్మారెడ్డి, కొల్కూరి మొగులయ్య, మల్లికార్జున్‌గౌడ్, మాణిక్‌రెడ్డి, జనార్ధన్, గాండ్ల శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్, ఉడుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం మండల కార్యవర్గం

**నాగల్‌గిద్ద, జూలై 28, ప్రభాతవార్త:**
కురుమ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా మేత్రి శ్రావణ్, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, యువత అధ్యక్షులుగా భీమన్న, ఉపాధ్యక్షులుగా వెంకట్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కురుమసంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు నవనాథ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిరాహార దీక్షలు

-174వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్ష




రిలే నిరాహారదీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

**గుమ్మడిదల, జూలై 28, ప్రభాతవార్త:**
రిలే నిరాహార దీక్షలు యథావిధిగా 174వ రోజుకు చేరాయి. గుమ్మడిదల మండలపరిధిలోని నల్లవల్లి గ్రామపంచాయతీపరిధిలో ప్యారానగర్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ (ఎంఎస్‌డబ్ల్యూ) పూర్తిగా ఎత్తివేయాలని నల్లవల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గత 174రోజుల నుండి నల్లవల్లిగ్రామ ప్రజలు డంపింగ్‌యార్డ్ విషయంలో భయాందోళనకు గురవుతూనే ఉన్నారు. పూర్తిస్థాయిలో డంపింగ్‌యార్డ్ ఎత్తివేస్తేనేతప్ప తమ బతుకులు బాగుపడతాయని లేదంటే ప్రశ్నార్థకంగా మారిపోతాయని భయాందోళనలో ఉన్నామని గ్రామస్థులు తెలిపారు. 174రోజులుగా గ్రామాలలో ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఇప్పటివరకు ఇలాంటి స్పష్టమైన హామీ రాలేదని అన్నారు. మా గ్రామ, సమీపంలో డంపింగ్‌యార్డ్ ఏర్పాటు చేస్తున్నందున సమస్య మాది అంటూ నల్లవల్లి గ్రామస్థులుగా ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ఏగ్రామప్రజలు, రాజకీయనాయకులు మద్దతు ఇచ్చినా, ఇవ్వకపోయినా తాము పోరాడి డంపింగ్‌యార్డ్‌ను ఎత్తివేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని గ్రామస్థులు తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమపోరాటం కొనసాగుతుందని గ్రామ సమీపం నుండి డంపింగ్‌యార్డ్‌ను తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని జెఎసి నాయకులు, గ్రామస్థులు, మహిళలు తెలిపారు.

# ఆధార్ సెంటర్ పేరుకే ఏర్పాటు చేశారు.. తీసేశారు?

-గుమ్మడిదల మున్సిపాలిటీలో ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు
-ప్రజల ఇబ్బందులు గుర్తు ఎరగరా?




గుమ్మడిదల మున్సిపాలిటీ దృశ్యం

**గుమ్మడిదల, జూలై 19, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల కేంద్రంతోపాటు మున్సిపాలిటీ పరిధిలో ఆధార్‌సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తమ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం ఆధార్ తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రజలు ఆధార్‌కోసం నానా తిప్పలు పడుతున్నారు. ఆధార్ కార్డు కోసం నానా అవస్థలు పడుతూ హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. ఒక్క రోజుతో అయ్యే పని కాదు రోజుల తరబడి పని పాట వదిలేసి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీగా గుమ్మడిదల ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈప్రాంతంలో ఆధార్‌సెంటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల చదువులు, పెన్షన్లు, గ్యాస్ సబ్సిడీలు, బ్యాంకు ఖాతా తెరిచే పని ఏ అంశానికైనా ఆధార్ అవసరం. నిత్యం పనికి వెళ్లే కార్మికులు, కూలీలు తమ రోజువారీ కూలీపని వదిలేసి ఆధార్ సర్వీసుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ఆధార్ కేంద్రం లేకుండా ఇబ్బందులు పడుతున్న ప్రజల కనీస అవసరాలను అధికారులు గుర్తించి, తక్షణమే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీలోని ఆధార్ సెంటర్ ఏర్పాటుచేసి కొన్నిరోజులే పరిమితంచేసి తీసేసారు. గుమ్మడిదలలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని పలువురు పలుమార్లు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. తక్షణమే ఆధార్ ఏర్పాటు కోసం జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సేవలు

-కోటి 30 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్
-45లక్షలు సొంత నిధులు అందచేసిన ఎమ్మెల్యే



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూలై 28, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని సబ్బండవర్గాల సంక్షేమమే లక్ష్యంగా పాలన అందిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో 1కోటి 30లక్షల రూపాయలతో (ఎమ్మెల్యే సొంతంగా 45లక్షలు అందించారు) నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నిధులతో పాటు రూ.45లక్షల తన సొంత నిధులను కమ్యూనిటీ భవన నిర్మాణానికి కేటాయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం సంక్షేమపథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ చేయూతతో పాటు నియోజకవర్గంలోని ఆయా పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రతిగ్రామాన్ని, పట్టణంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పరమేష్‌యాదవ్, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బెల్ట్ షాపుల జోరు సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు

-పట్టించుకోరు ఎక్సైజ్ అధికారులు




వైన్ షాప్ నుంచి బెల్ట్ షాపులకు మద్యంను తరలిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, జూలై 28, ప్రభాతవార్త:**
పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో బెల్ట్ షాపులు మూడు ఫుల్ బాటిళ్లు, ఆరు బీర్లు అన్న చందంగా జోరుగా అక్రమ వ్యాపారం కొనసాగుతోంది. మండల కేంద్రాలైన పుల్‌కల్, చౌటకూరులతో పాటు సింగూరు, శివంపేట గ్రామాల్లో అధికారికంగా మద్యం దుకాణాలు కొనసాగుతుండగా దాదాపుగా ప్రతి గ్రామాల్లోని కిరాణా కొట్టుల్లో మద్యం విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల్లో అక్రమ వ్యాపారం నిత్యం జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్ షాపులతో గ్రామాల్లో రాత్రిపూట బయట తిరిగాడేందుకు మహిళలు, వృద్ధులు జంకుతున్నారు. బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు మద్యం అందిస్తుండటంతో మందుబాబుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.

## పంటలను పరిశీలించిన ఎఓ అభినాష్‌వర్మ

**న్యాల్‌కల్, జూలై 28, ప్రభాతవార్త:**
గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో రైతులు సాగు చేసుకుంటున్న పత్తి, సోయాబీన్, టమాటా పంటల పరిస్థితి ఎలా ఉందో అని మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ సోమవారం పరిశీలించారు. మండల పరిధిలోని అత్నూర్, కాకిజనవాడ గ్రామాల్లో రైతులు సాగు చేసుకుంటున్న పంటలను పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. అధిక వర్షం ఉన్న చోట పత్తి పంటలో ఎకరానికి 8వందల గ్రాముల నుంచి 1 కిలో వరకు సిఓసి (కాపర్ ఆక్సీక్లోరైడ్) వేర్లకు చేరేలా పిచికారి చేసుకోవాలన్నారు. ట్రిపుల్ 19 ఎకరానికి కిలో చొప్పున వారానికి రెండు మార్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

## పెచ్చులూడిన బద్రిగూడెం పాఠశాల

-భయాందోళనలో విద్యార్థులు



పాఠశాల భవనం పైకప్పు పెచ్చులూడి తరగతిగదిలో పడిన దృశ్యం

**చౌటకూరు, జూలై 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బద్రిగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం గత వారంరోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆదివారం పాఠశాల భవనంపై కప్పు పెచ్చులూఇ తరగతి గదిలో పడిపోయింది. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో ప్రమాదం నుంచి విద్యార్థులు తప్పుకున్నారని చెప్పవచ్చు. పాఠశాల కొనసాగిన రోజులో పైకప్పు ఊడిపడితే తమ చిన్నారుల పరిస్థితి ఏమిటని తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. సోమవారం పాఠశాలను ఎంపిడిఓ శంకర్, పంచాయతీ రాజ్ ఎఈఈ శశికుమార్‌లు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. మరమ్మతుల కొరకు ప్రతిపాదనలు పంపుతామని ఎంపిడిఓ శంకర్, ఎఈఈ శశికుమార్‌లు పేర్కొన్నారు. పాఠశాల భవనం మరమ్మతు దిశలో ఉండటంతో ముందస్తు జాగ్రతలో భాగంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో పాఠశాల తరగతులు నిర్వహించినట్లు చౌటకూరు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనురాధ తెలిపారు.

## మునిపల్లి పిహెచ్‌సిలో ఓపిడి హాల్ ప్రారంభం




ఓపిడి హాల్ ప్రారంజబించిన డిటిఎల్ రీజినల్ హెడ్ వినిష్‌తివారి

**మునిపల్లి, జూలై 28, ప్రభాతవార్త:**
మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొత్తగా నిర్మించిన ఓపిడి వెయిటింగ్ హాల్‌ను సోమవారం డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ రీజినల్ హెడ్ వినీష్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపిడి వెయిటింగ్ హాల్ రోగి సంరక్షణ, ఆసుపత్రి అనుభవాన్ని మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. అందరికీ ఆరోగ్యసేవలను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. కొత్తగా ప్రారంభించబడిన వెయిటింగ్ హాల్, ప్రతికూల వాతావరణంలో సంప్రతింపులు వైద్యసేవల కోసం ఎదురు చూసే వారికి సౌకర్యవంతంగా వుంటుందన్నారు. రోగులకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి రూపొందించబడిందన్నారు. కార్యక్రమంలో డెక్కన్ టోల్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ రాజేష్ విచారే, మునిపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్యారాణి, టోల్‌వేస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**సిర్గాపూర్, జూలై 28, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో ఈ నెల 29వ తారీఖున ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఉదయం 10గంటలకు గ్రామం లోని రైతువేదికలో ఉద్యానవన అధికారుల సమన్వయంతో రైతులకు పంటసాగుపై, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పిస్తా మని, రైతులు పెద్దసంఖ్యలో చేరుకుని పంటసాగుపై అవగాహన పొందాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# కల్తీ కల్లు నివారణకు ఈత వనాలు

-ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు




రేణుకాఎల్లమ్మ ఆలయ ఆవరణంలో మొక్కలను నాటుతున్న ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు

**కౌడిపల్లి, జూలై 28, ప్రభాతవార్త:**
కల్తీ కల్లు విక్రయించి జైళ్ల పాలుకాకుండా ఉండాలన్న, కల్తీ కల్లు నివారణకు ఒక్కటే మార్గం ప్రతి గౌడన్న ఈత వనాలన పెంకం చేయాలని నర్సాపూర్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై రాఘవేంద్రరావు పేర్కొన్నారు. సోమ వారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లి గౌడ సంఘం నూతన నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో 75వ వన మహోత్సవంలో భాగంగా ఏర్పాటు ఈత వనాల నాటుడు కార్యక్రమాన్నికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేవతలు మెచ్చిన ఈత పానీయం (కల్లు)ను మత్తు పదార్థాలతో కలిపి కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోంటామని ఆయన హెచ్చరించారు. ప్రతి కల్లు సొసైటీ సభ్యులు వారివారి గ్రామ శివారుల్లో గల చెరువు కట్టలపై, కుంటల వద్ద, రైతులు బీడు భూములుగా వదిలి చోట ఈత మొక్కలన నాటి ఈత వనం పెంచుకోవడంతో ఆర్థిక అభివృద్ధితో పాటు స్వచ్ఛమైన కల్లును మద్యం ప్రియులకు అందించ వారైతారని ఆయన హితువు చెప్పారు. అనంతరం గౌడ రేణుకా ఏల్లమ్మ ఆలయం వద్ద 500 ఈత మొక్కలను గౌడన్నల చేత నాటించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయన తోపాటు ఎక్సైజ్ కానిస్టేబులు జావేద్ హుస్సేన్, వినోద, సందీప్, గౌడ సంఘం సభ్యులు చంద్రం వెంకటేశం గౌడు, ఓబలాషి ప్రభుగౌడు, గొనెగారి సుధాకర్ గౌడు దంపతులు, పోన్నం మహావీర్‌గౌడు పాల్గొన్నారు.

## వడ్డి మీదుగా బీదర్‌కు ఆర్టీసి సౌకర్యం

-ఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం



ఆర్టీసి డిపో మేనేజర్‌ను సన్మానిస్తున్న వడ్డి గ్రామస్థులు

**న్యాల్‌కల్, జూలై 28, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ ఆర్టీసి డిపో నుంచి మండల కేంద్రమైన న్యాల్‌కల్ మీదుగా అత్నూర్, డపూర్, వడ్డి, శంశల్లాపూర్ గ్రామాల గుండా కర్ణాటకలోని బీదర్‌పట్టణానికి బస్సుసౌకర్యం కల్పిస్తామని నారాయణఖేడ్ ఆర్టీసి డిపో మేనేజర్ మల్లేశం వడ్డి గ్రామస్థులకు హామీ ఇచ్చారు. వడ్డి గ్రామం గుండా బీదర్ పట్టణానికి ఆర్టీసి బస్సును నడపాలని గ్రామ యవకులు ఇటీవల నారాయణఖేడ్ డిపోలో మేనేజర్ మల్లేశంకు వినతి చేసిన విషయం విదితమే. గ్రామస్థుల వినతి మేరకు సోమవారం డిపో మేనేజర్ రోడ్ సర్వేచేశారు. ఈసందర్భంగా వడ్డి గ్రామస్థులు డిపో మేనేజర్ మల్లేశంను శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మహిళల భద్రతే షీ టీం లక్ష్యం



విద్యార్థినులకు షీ టీంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**మనూర్, జూలై 28, ప్రభాతవార్త:**
మహిళల భద్రతే లక్ష్యంగా షీ టీం పనిచేస్తోందని నారాయణఖేడ్ డివిజన్ షీ టీం ఇంచార్జి, ఎఎస్ఐ తులసీరాం, కానిస్టేబుల్ చాంగుబాయి అన్నారు. సోమవారం మండలపరిధిలోని పుల్‌కుర్తిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తులసీరాం, చాంగుబాయిలు మాట్లాడుతూ విద్యార్థినులను వేధించడం, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అపరిచితుల ఫోన్లకు సమాధానాలు ఇవ్వవద్దని, లింక్‌లపై క్లిక్ చేయవద్దన్నారు. హెల్ప్‌లైన్ నంబర్ 1098కు కాల్‌చేసి సహాయం అందుకోవాలని మహిళలకు, విద్యార్థినులు సూచించారు. అత్యవసరమైతే తులసీరాం (9492651635), చాంగుబాయి (9121610750)లను సంప్రతించాలని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పిఎంశ్రీ పథకం కింద కూచన్‌పల్లి పాఠశాల ఎంపిక

-మండల విద్యాధికారి మధుమోహన్

**హవేలీఘనపూర్, జూలై 28, ప్రభాతవార్త:**
ప్రధానమంత్రి టీం ఫర్ రేసింగ్ పిఎంశ్రీ పథకం కింద మండల పరిధిలోని కూచన్‌పల్లి పాఠశాల ఎంపికైనట్లు మండలవిద్యాధికారి మధు మోహన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి టీం ఫర్ రేసింగ్ పిఎంశ్రీ పథకం కింద రాష్ట్రంలో ఎంపికైన పాఠశాలల్లో జిల్లాకు అత్యుత్తమ పాఠశాలగా మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం కూచంపల్లి ఎంపిక చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో అన్నిరకాల కార్యక్రమాలు, విద్యార్థులసంఖ్య, పాఠశాలల్లో అన్నివసతులుతోపాటు ల్యాబ్, గ్రంథాలయం, ఎన్‌సిసి అమలుకు ప్రామాణికంగా తీసుకున్నామన్నారు. పిఎంశ్రీ కింద మెదక్‌జిల్లా నుండి ఎంపికైన కూచంపల్లి పాఠశాలకు మునుముందు మరిన్ని అవకాశాలు కల్పించే విధంగా పాఠశాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దుతానని అన్నారు. పాఠశాల ఎంపికపై రాష్ట్ర జిల్లా విద్యాశాఖలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూచంపల్లి పరిసర గ్రామస్థులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తంచేశారు.

## ప్రజలపై స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

-మాజీ గుమ్మడిదల ఎంపిపి సద్ది ప్రవీణ



స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపిపి దంపతులు

**గుమ్మడిదల, జూలై 28, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో వీరన్న గూడెం వార్డులో కొలువైయున్న వీరభద్ర స్వామి ఆలయాన్ని సోమవారం రోజున తాజా మాజీ ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ్ భాస్కర్ రెడ్డి, దంపతులు దర్శించుకున్నారు. అనంతరం వారు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన దేవాలయాలలో వీరభద్ర స్వామి ఆలయం ఉందని ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఉందని భక్తులు కోరుకున్న కోరికలను తీరుస్తారని అన్నారు. గుమ్మడిదల మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధి వార్డులలోని ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ ఆవరణలో వంటగది

-ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



మహాదేవుని ఆలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జూలై 28, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మహాదేవుని ఆలయంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన వంటగదిని సోమవారం ఉదయం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ విజయ్‌కుమార్, గూడెం మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌గౌడ్, కంకర శ్రీను, వెంకటేష్, శంకర్, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.